రాగం : తాళం : గానం :
రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం సంగీతం : కె. రామాచారి

# 111. సుందర

ప || సుందర భారతవని సుధలూరే మధుర భామిని
నీ మనసే మంజుల వాహిని ఇల విరిసే బృందావని || సుందర ||

చ || 1 హిమవత్ పర్వత శిఖరాలే నీ కీర్తి శిఖలుగా
గలగల పారే నదులన్నీ నీ చిరునవ్వుగా
అందాలొలికే ఈ ప్రకృతే నీ మేని హోయలుగా
నిలచీ, వెలసిన అందాల ఖనివే నీవుగా || సుందర ||

చ || 2 ఎందరోవీరుల త్యాగ ఫలం నేటి నీ రూపం
కళలకు కాణాచిగా వెలసిన స్వర్ణ మణిహారం
వేదనాదాల ప్రతిరూపం ఈ నందనం
ఎంత చూసినా తనివి తీరని స్వర్గధామం || సుందర ||